స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 101 | శనివారం, 29 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 101 | SATURDAY, AUGUST 29, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## బిసి, ఇబిసి విద్యార్థులకు చేయూత

2 లో..

- విదేశీ విద్యకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరణ

### రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా

# గట్టిగా వాదించండి

### మహారాష్ట్ర, ఏపీతో జలవివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని ఆదేశం

- నదీజలాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సుప్రీంకోర్టు, సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీలో వాదించాల్సిన అంశాలపై చర్చ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

అంతర్రాష్ట్ర జల వివాదాలపై వివిధ వేదికలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబరు 1న తుమ్మిడిహట్టిపై దిల్లీలో జరగనున్న అధికారుల భేటీ, సెప్టెంబరు 7న సీడబ్ల్యూసీ హైలెవెల్ కమిటీ సమావేశ ఎజెండాపై చర్చించినట్లు తెలుస్తోంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు, కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి నదీ జలాల నిర్వహణ బోర్డుల్లో ఉన్న వివిధ కేసులపై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. కేసులు ఏ దశలో ఉన్నాయి?, ఇతర రాష్ట్రాల వాదనలేంటి?, తెలంగాణ ప్రయోజనాలు వంటి అంశాలపై సీఎం ఆరా తీసి నట్లు సమాచారం. సమీక్షలో నీటి పారుదల శాఖ మిగతా 2లో..



**రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం**

- ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు
- వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ
- సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య
- సిఎంకు రాఖీలు కట్టిన మహిళా కానిస్టేబుల్స్

2

### నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు

# పనితీరుకు ప్రామాణికం

- విజన్ ప్లాన్‌పై ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సీఎం చేతుల మీదుగా "ప్రమాణ్ కృతిమ మేధ ఆపరేటింగ్ సిస్టమ్" ఆవిష్కరణ
- ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు

అమరావతి/ఉండవల్లి, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సవిక్షలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్స్‌తో సీఎం మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయడం దేశంలోనే ప్రథమంగా ఏపీలోనే అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గాల విజన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.



వినూత్నంగా ఆలోచించాలి... మెరుగైన సేవలు అందించాలి ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని, ఈ ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించేందుకే సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై విద్యా భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ప్లాన్‌ను వర్తింపజేస్తూ సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని కోరారు. పరిపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ మిగతా 2లో..



### 2047 నాటికి 50 శాతం

## పచ్చదనమే లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు

2

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

- ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య):

క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని లక్కీడ్రాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి



తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్ధిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.



### భారత అమ్ములపొదిలోకి

## జావెలిన్ క్షిపణి

2 లో..

- రక్షణ రంగంలో మరో ముందడుగు
- అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు





## బంగారం మైనింగ్‌లో హట్టి-సింగరేణి జతకట్టాలి

2 లో..

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దిశా నిర్దేశం
- హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన

# ఆల్ టైమ్ రికార్డు

- ఎకరం రూ.269 కోట్లు
- రికార్డులు తిరగరాసిన రాయదుర్గం భూముల వేలం
- 5.38 ఎకరాల విక్రయంతో ప్రభుత్వానికి రూ.1,447.22 కోట్ల ఆదాయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):





రాయదుర్గం భూముల వేలంలో ఆల్ టైమ్ రికార్డు నమోదైంది. వేలంపై సుప్రీం తీర్పు తరవాత వాటికి బంగారాన్ని మించిన ధరలు పలుకుతున్నాయి. ఇలా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. రాయదుర్గంలో ఎకరం భూమి ధర ఏకంగా రూ.269 కోట్లు పలికింది. వారం క్రితం ఇక్కడే ఎకరం ధర రూ.264 కోట్లు పలకగా, తాజాగా దాని పక్కనే ఉన్న ప్లాట్‌లో ఎకరానికి రూ.269 కోట్లు పలకడం విశేషం. రాయదుర్గం సర్వే నంబరు 83/1లోని 5.38 ఎకరాలకు తాజాగా టీజీఐఐసీ వేలం నిర్వహించింది. కనీస ధర రూ.175 కోట్లుగా నిర్ణయించింది. రూ.10 కోట్లు ముందస్తుగా చెల్లించిన వారికి ఆన్‌లైన్ వేలంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. దీంతో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పోటీపడ్డాయి. చివరికి వంశీరాం బిల్డర్స్ ఎకరానికి రూ.269 కోట్ల చొప్పున 5.38 ఎకరాలను కొనుగోలు చేసింది. దీంతో టీజీఐఐసీ కాసుల పంట పండినట్లైంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.1,447 కోట్లు సమకూరాయి.





### పెరుగుతున్న డ్రగ్స్ కేసులే

# అతి పెద్ద సవాల్

- రాష్ట్రంలో మూడేళ్లలో 7.15% పెరిగిన నేరాలు
- డ్రగ్స్ కేసుల్లో సైబరాబాద్ టాప్..
- ఫీల్డ్ లెవల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలి
- పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి
- నేర నియంత్రణలో సాంకేతికతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి
- అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఉన్నతాధికారులు నేరాల సమీక్షను కేవలం కాగితాలకే, గణాంకాలకే పరిమితం చేయకూడదని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి నేరం వెనుక ఉన్న కారణాలు, నేరస్థుల పద్ధతులు దర్యాప్తుతో పాటు కేసుల పరిష్కారాన్ని లోతుగా విశ్లేషించినప్పుడే క్రైమ్‌రేట్‌ను సమర్థవంతంగా మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 101
శనివారం 29 ఆగస్టు, 2026

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్

- విశాఖ కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్

అమరావతి, (వార్త వేదిక సూర్య): ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ఎఐ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్ స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోవిటర్ల పొడవైన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్'లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మచిలీపట్నం'హైదరాబాద్'ముంబై, చెన్నై 'హైదరాబాద్' ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా' ఇండియా కనెక్ట' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్'హంగ్రీ ఏఐ మోడల్స్ కంటే ఏఐ ఇన్ఫరెన్సింగ్, క్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది.

## నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు పనితీరుకు ప్రామాణికం

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయష్ కుమార్, ఏపీఎస్ డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సీఎం చేతుల మీదుగా "ప్రమాణ్ కృతిమ మేధ ఆపరేటింగ్ సిస్టమ్" ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా "ప్రామాణిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్" రూపొందించిన "ప్రమాణ్ ఆపరేటింగ్ సిస్టమ్"ను ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత అకౌంటింగ్ మరియు స్టాట్యూటరీ కాంప్లయన్స్ జనరేటెడ్ అప్లికేషన్ గా రూపొందించిన "ప్రమాణ్ ఆపరేటింగ్ సిస్టమ" ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ ఛైర్మెన్ లంకా దినకర్, సీఈఓ అవినాష్ రైనా, ముఖ్య కార్యనిర్వాహక సభ్యులు ఆశిష్, చార్టర్డ్ అకౌంటెంట్లు మేఘన, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు

రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎంను కలిసిన వారిలో మంత్రి సవిత, మాజీమంత్రి సుజాత, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆచంట సునీత తదితరులున్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా గట్టిగా వాదించండి

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈనెల 26న జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో ప్రభుత్వం తమ అభ్యంతరాలను వివరించింది. ఈఎన్సీ జనరల్ రమేశ్‌బాబు 2027 ఆగస్టు వ రకు తాగునీటి అవసరాల కోసం 112 టీఎం సీల నీటిని కేటాయించాలని బోర్డును కోరారు. ఈ మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ల్లో అవసరమైన నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ కోరింది. అలాగే తాగునీటి అవసరాల కోసం తమకు 47 టీఎ ంసీలు కేటాయించలన్న ఏపీ ప్రతిపాదనపై తీ వ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సమా వేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వా యిదా పడింది. తదుపరి సెప్టెంబర్ నాలుగున జరిగే తదుపరి సమావేశంలోనూ తెలంగాణ ప్రభుత్వ ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. ఎల్‌నినో ప్రభావం తో ఏర్పడిన వర్షాపాతం లోటును దృష్టిలో ఉం చుకొని తాగునీటి విషయంలో రాజీ పడకుండా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యంగా కనిపి స్తోంది.

### రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం

రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది. మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ విడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమ శిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సల్యం ప్రకటించారు.

## సెప్టెంబర్ 1న 'ఛలో విజయవాడ'ను విజయవంతం చేయాలి

కాకినాడ, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'ఛలో విజయవాడ' కార్యక్రమాన్ని సీపీఎస్ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డా.ఎం.రవికుమార్ పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని, గత పోరాటాల ఫలితంగా విధి నిర్వహణలో మృతి చెందిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు కుటుంబ పెన్షన్, గ్రాట్యుటీ ప్రయోజనాలు సాధించామని తెలిపారు. 2003 బ్యాచ్ ఉద్యోగులకు ఓపీఎస్ ప్రయోజనాల విషయంలోనూ సంఘం పోరాడిందన్నారు. ఉద్యోగుల ఐక్యత, సంఘటిత పోరాటాలతోనే గత విజయాలు సాధ్యమయ్యాయని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ సాధించేందుకు మరోసారి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ప్రతి సీపీఎస్ ఉద్యోగి సెప్టెంబర్ 1న విజయవాడకు తరలిరావాలని డా. రవికుమార్ కోరారు.

## పెరుగుతున్న డ్రగ్స్ కేసులే అతి పెద్ద సవాల్

(మొదటి పేజీ తరువాయి)

కట్టడి చేయగలమని డీజీపీ వెల్లడించారు. పోలీస్ శాఖలో క్షేత్రస్థాయి పరిశోధన, ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరాల సవిక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సవిక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్రణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సవిక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎనఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70-80 శాతంగా ఉన్న.. సీసీటీఎనఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సవిక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023'24లో 2,65,377 కేసులు నమోదు కాగా.. 2025'26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023'24లో 2,026 ఉండగా.. 2025'26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు. మరోవైపు సైబర్ నేరాలు 25,373 నుంచి 22,000కు తగ్గి 13.29 శాతం, ఆర్థిక నేరాలు 37,690 నుంచి 32,684కు తగ్గి 13.28 శాతం క్షీణించాయని చెప్పారు. తీవ్ర నేరాల్లో 10.33శాతం తగ్గాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

మంగళగిరి, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య): ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం విడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. "ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ'గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం.

ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ'గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

## బిసి, ఇబిసి విద్యార్థులకు చేయూత

- విదేశీ విద్యకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరణ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తులను తెలంగాణ ఈ'పాస్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థులకు అవకాశం లభిస్తుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 35 సంవత్సరాల్లోపు ఉండాలి.విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. జిఆరఇ, జిమాట్ స్కోర్‌తో పాటు టోఫెల్ తదితర పరీక్షల్లో అవసరమైన స్కోర్ సాధించి ఉండాలి. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యం ఉన్న బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి మంచి అవకాశాన్ని అందిస్తోంది.





## బంగారం మైనింగ్‌లో హట్టి-సింగరేణి జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్దేశం
- హట్టి, యుటి బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన

హైదరాబాద్, (వార్త వేది సూర్య): బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి'సింగరేణి భాగస్వామ్యంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు.అనంతరం యుటీ భూ గర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలించారు.భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుండ, యెమ్మరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

## రక్షణ రంగంలో మరో ముందడుగు

- అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు

న్యూఢిల్లీ: భారత్-అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ పర్గెట' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.





# రంగారెడ్డి



## అక్కాచెల్లెళ్ల ప్రేమాభిమానాలు మరువలేనివి

### టీడీపీ సీనియర్ నాయకులు యు. విజయ్ కుమార్

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :
రక్షాబంధన్ సందర్భంగా అక్కలు, చెల్లెళ్లు, మహిళా నాయకులు ఆత్మీయంగా టీడీపీ సీనియర్ నాయకులు యు. విజయ్ కుమార్‌కు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, అక్కాచెల్లెళ్ల నుంచి లభించిన ఆత్మీయత, అభిమానం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. రాఖీ కట్టి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అక్కాచెల్లెళ్లందరికీ ఎల్లప్పుడూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, వారి జీవితాలు ఆనందమయంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

## రక్షాబంధన్ సోదర--సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక : పర్వతాల రాజేందర్

రాజేంద్రనగర్ , ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :



రక్షాబంధన్ పర్వ దినాన్ని పురస్క రించుకుని తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి పర్వతాల రాజేందర్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య నమ్మకం, రక్షణ, నిస్వార్థమైన గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళల పట్ల గౌరవం, రక్షణ, ఆత్మీయతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఆకాంక్షించారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా చిలుకూరు సోదరీమణులతో రాఖీలు కట్టించుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య)



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని , మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగురాజు , స్థానిక వార్డు కౌన్సిలర్స్ శ్రీమతి సదువు శ్రీలత రామచందర్ , కళ్లెంల జగపతి బాబు , శ్రీమతి గౌర అనసూయ నరసింహ శ్రీమతి గునుగుర్తి శిరీష కిరణ్ , సంబంధించిన సోదరీమణులతో ఆయన నివాసంలో రాఖీలు కట్టించుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సోదరీమణులందరూ ఆత్మీయంగా రాఖీలు కట్టి సోదర ప్రేమాభిమానాలను చాటుకున్నారని రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని సోదరీమణుల ప్రేమాభిమానాలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ తనకు కొండంత అండగా ఉంటాయని సోదరీమణులకు కూడా నేను ఎప్పుడు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సోదరభావం, వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భారతీయసంస్కృతిలో అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యా యత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగ. శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగకు పురాణాల్లో కూడా విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. పురాణ కథనం ప్రకారం.. ఒకసారి శ్రీకృష్ణుడి వేలికి గాయం కావడంతో రక్తం కారింది. అది గమనించిన ద్రౌపది వెంటనే తన చీర కొంగును చింపి ఆయన వేలికి కట్టింది. ద్రౌపది చూపిన ఆప్యాయతకు శ్రీకృష్ణుడు సంతోషించి, ఆమెను ఎల్లప్పుడూ రక్షిస్తానని మాట ఇచ్చినట్లు పురాణ కథనం. అనంతరం కౌరవుల సభలో ద్రౌపదికి అవమానం జరిగినప్పుడు శ్రీకృష్ణుడు ఆమె గౌరవాన్ని కాపాడాడని మహాభారత కథనం. ఈ సంఘటనను రక్షాబంధన్ భావనకు ప్రతీకగా భావిస్తారు. ఇదే విధంగా మరో పురాణ గాథ ఇంద్రుడు, ఇంద్రాణికి సంబంధించినది. దేవాసుర సంగ్రామంలో ఇంద్రుడికి విజయం కలగాలని కోరుకున్న ఇంద్రాణి పవిత్రమైన రక్షాసూత్రాన్ని ఇంద్రుడి చేతికి కట్టిందని పురాణాల్లో పేర్కొంటారు. ఆ రక్షాసూత్రం ఇంద్రుడికి ధైర్యం, విజయాన్ని ప్రసాదించిందని విశ్వాసం.రక్షాబంధన్ కేవలం సోదరుడి చేతికి సోదరి రాఖీ కట్టే పండుగ మాత్రమే కాదు. పరస్పరం ఒకరికొకరు అండగా నిలవడం, కష్టసుఖాల్లో తోడుగా ఉండటం, కుటుంబ బంధాలను మరింత బలపరచుకోవడం ఈ పండుగ ప్రధాన సందేశం. రాఖీ కట్టిన అనంతరం సోదరీమణులు సోదరుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కోరుకుంటారు.

# ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు

### సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్





సికింద్రాబాద్, ఆగస్టు 28(వార్త వేదిక సూర్య)
రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పద్మశాలి సంఘం కార్యాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు పాల్గొన్నారు. అనంతరం 11 మంది తో కలిసి గాయత్రి మరియు జంజర పూజ కార్యక్రమం నిర్వహించారు. మంద జగన్ - భవాని, మంద ఈశ్వర్ - రమ, మార్పెల్లి రవి - సునిత, మంద మురళి - భవాని, స్వర్గం బాబురావు - స్వరూప, కర్నాటి వెంకటేష్ - స్వరూప, వేముల శ్వేత - రాజు, చింతకింది సుధాకర్ - వాసుద, కరుణాకర్ - లావణ్య, ఆమంచ మార్కండేయ - రమ, తౌటం సతీష్ - కావ్య, దిండిగల శ్రీకాంత్ - సంగీత, అంకం శ్రీకాంత్, చింతకింది సాయి కిరణ్ .ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, బొమ్మ నరేందర్, గోలి జనార్ధన్, వల్లపు కృష్ణమూర్తి, వోగ్గు శ్రీధర్, గబ్బేట రాజు, బొగ సంజీవ కుమార్, కర్పల్లి శ్రీకాంత్, తిరుమల రవి, తిరుమల సంతోష్, పులి శివకుమార్, శ్యామల శివకుమార్, ఆమంచ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సోదరభావం, దేశభక్తి పెంపొందించడమే రక్షా బంధన్ ఉద్దేశ్యం



### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఢిల్లీ భాను ప్రసాద్ "నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనమంతా మన దేశానికి రక్ష"

మహేశ్వరం ఆగస్టు 28 వార్త వేదిక సూర్య
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో మరియు కందుకూరు పోలీస్ స్టేషన్ లో రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు రాఖీలు కట్టి, రక్షా బంధన్ పండుగ విశిష్టతను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఢిల్లీ భాను ప్రసాద్ మాట్లాడుతూ.. రక్షా బంధన్ అనేది కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, సమాజంలో పరస్పర రక్షణ, సోదరభావం, ఐక్యతను పెంపొందించే గొప్ప సంస్కారమని అన్నారు.

"నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనమంతా మన దేశానికి రక్ష" అనే భావన ప్రతి విద్యార్థిలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండి, సమాజం మరియు దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దేశ భద్రత, సమాజ శ్రేయస్సు ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుంచే సేవాభావం, దేశభక్తి, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్, కందుకూరు నగర కార్యదర్శి గంగవరం వినయ్, విశ్వనాథ్, కార్తీక్, చరణ్, వినయ్, ఫరూఖ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్షణగా నిలుస్తున్న పోలీసులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్




### - ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్



రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :
విద్యార్థులు, మహిళలు, ఆడపిల్లల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రాఖీలు కట్టి ఎస్ఎఫ్ఐ నాయకులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ఎస్ఐ హర్షద్ అలీకి ఎస్ఎఫ్ఐ నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. "ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం" అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లల రక్షణ, విద్య, సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడూ రక్షణగా నిలుస్తున్న పోలీసుల సేవలను గుర్తిస్తూ రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. రక్షాబంధన్ కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలోని మహిళలు, ఆడపిల్లలకు రక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యతను గుర్తుచేసే పండుగగా చూడాలని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మత్తు పదార్థాల ప్రభావం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి నియంత్రణకు పోలీసులు చేస్తున్న కృషికి ఎస్ఎఫ్ఐ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల భద్రత, మహిళల రక్షణ కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని కేవై ప్రణయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్ సోహెల్, నిహారిక, శ్రావణి, కిరణ్, రుద్రాక్ష, సాయి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ఘనంగా సామూహిక యజ్ఞోపవీత ధారణ



రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :
పద్మశాలి సామాజిక వర్గ ఆరాధ్య దైవమైన శ్రీ భావనా ఋషి జయంతిని పురస్కరించుకుని మణికొండ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహిక యజ్ఞో పవీత ధారణ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంచవటి కాలనీలోని శ్రీ లలితా సమేత కామేశ్వర ఆలయంలో గాయత్రీ మాత పూజ అనంతరం సామూహికంగా యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రావణ పౌర్ణమిని జంధ్యాల పౌర్ణమి, నూలి పున్నమి, రాఖీ పౌర్ణమిగా పిలుస్తారని నిర్వాహకులు తెలిపారు. పద్మశాలి సమాజ చారిత్రక నూలు వృత్తి పుట్టుకకు ఈ పౌర్ణమి నాంది అని, గాయత్రీ మంత్రాన్ని పఠిస్తూ నూతన యజ్ఞోపవీతాన్ని ధరించే ఆచారాన్నే ఉపాకర్మగా పేర్కొంటారని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుక - అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక

మహేశ్వరం ఆగస్టు 28 వార్త వేదిక సూర్య



రక్త సంబంధం కన్నా మించిన ఆత్మీయ అనుబంధానికి ప్రతీకే రక్షాబంధన్ పండుగ. చెల్లెలు అన్న చేతికి రాఖీ కట్టి ఆయురారోగ్యాలు కోరుకోగా, అన్న తన చెల్లెలికి జీవితాంతం అండగా ఉంటానని మాట ఇచ్చే పవిత్రమైన పర్వదినం ఇది. చిన్ననాటి అల్లరి గొడవల నుండి పెద్దయ్యాక ఒకరికొకరు తోడుగా నిలిచే వరకు అన్నా-చెల్లెలి బంధం ప్రతి క్షణం ప్రత్యేకమే. సోదరి తన సోదరుడి నుదుటన తిలకం దిద్ది, హారతి ఇచ్చి, మణికట్టుకు రాఖీ కట్టి తన ప్రేమను చాటుకుంటుంది. సోదరుడు ఆమెకు జీవితాంతం రక్షగా ఉంటానని భరోసా ఇస్తాడు. నేడు రాఖీ వేడుక కేవలం సొంత అన్నా-చెల్లెళ్లకే పరిమితం కాలేదు. బంధాల విలువ తెలిసిన ప్రతి ఒక్కరూ ఈ వేడుకను జరుపుకుంటున్నారు. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తున్న జవాన్లకు చెల్లెళ్లు రాఖీలు పంపుతూ తమ ఆప్యాయతను చాటుతున్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో, దూర ప్రాంతాల్లో ఉంటున్నా సరే వీడియో కాల్స్ ద్వారా రాఖీ కట్టి, బహుమతులు పంపుకుంటూ ఈ బంధాన్ని మరింత బలపరుచుకుంటున్నారు. రాఖీ అనేది కేవలం దారం కాదు, అది నమ్మకం, జీవితాంతం నిలిచే తోడు.

## భావన ఋషి నగర్‌లో మార్కండేయ ట్రస్ట్ భవనంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమం

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :



రాఖీ పౌర్ణమి సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో భక్త మార్కండేయ స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గాయత్రి ధారణ, గాయత్రి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులు, స్థానికులకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, కాశీగారి యాదగిరి, ఉష్కమూరి విజయ్ కుమార్, ఉష్కమూరి శ్రీనివాస్, సామల యాదయ్య, ఏర్వ కుమారస్వామి, కైరం కొండ శ్రీనివాస్, ఇప్పలపల్లి చిరంజీవి, కొంపల్లి జగదీష్, సిద్దిరాల రాజ్ కుమార్, దశపతి బిక్షపతి, దశపతి రాజు కులబంధువులు పాల్గొన్నారు.

## బాధిత మహిళలకు సోదరుడిగా అండగా నిలిచిన తీన్మార్ మల్లన్నకు రాఖీ కట్టిన హనుమాన్ నగర్ బస్తీ మహిళలు

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :



జీవితాల్లో అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదురైన సమయంలో సోదరుడిలా అండగా నిలిచిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ బస్తీ మహిళలు రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు కట్టి తమ ప్రేమాభిమానాలు, కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.హనుమాన్ నగర్ ప్రాంతంలో తమ ఇళ్లను అక్రమార్కులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధిత మహిళలు తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయం జరిగే వరకు పోరాడుతానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. తమకు ఎవరూ తోడుగా నిలవని సమయంలో తీన్మార్ మల్లన్న సోదరుడిలా ముందుకొచ్చి ధైర్యం చెప్పారని, తమ హక్కుల కోసం పోరాడారని తెలిపారు. అందుకే రాఖీ పండుగ రోజున ఆయనకు రాఖీ కట్టి తమ సోదరుడిగా భావి స్తున్నామని పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ బాధితులకు అండగా నిలుస్తున్న తీన్మార్ మల్లన్న సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్నారని మహిళలు కొనియాడారు.

## జీహెచ్ఎంసీ చట్టం మార్పులపై ప్రజాహిత సూచనలు

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :



ఆధునీకరణ కోసం ప్రతిపాదించిన 2026 కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లుపై ది సిటీజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సీతారం దూళిపాల, అందె లక్ష్మణ్‌రావు, ఆరీఫ్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్, ఆకుల నరేష్ తదితరులు శాసనసభ్యులకు బహిరంగ లేఖ రాశారు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తి, ప్రజల భాగస్వామ్యాన్ని కాపాడేలా బిల్లును సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రతి వార్డులో సమర్థవంతమైన వార్డు కమిటీలు ఏర్పాటు చేసి, మహిళలు, నివాస సంక్షేమ సంఘాలు, పౌర సమాజానికి ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు.

పౌర సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులకు ఆర్థిక, పరిపాలనా అధికారాలు కల్పించాలని, పన్నుల విధానంలో ప్రజలపై అదనపు భారం పడకుండా న్యాయమైన విధానం అవలంబించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికైన కార్పొరేటర్ల స్వయం ప్రతిపత్తి, హక్కులు, జవాబుదారీతనానికి చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 101
శనివారం
29 ఆగష్టు 2026



## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

### - మార్కండేయ నగర్‌లో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :
కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని అక్కలు తమ చిన్ని తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. తమ్ముళ్ల నుదుట తిలకం దిద్ది, రాఖీ కట్టి వారి సుఖసంతోషాలను ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్ల ప్రేమకు, అన్నదమ్ముల ఆప్యాయతకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతాయని తెలిపారు. "రాఖీ దారం చిన్నదైనా.. అందులో దాగి ఉన్న ప్రేమానుబంధం ఎంతో గొప్పది" అంటూ వేడుకల్లో పాల్గొన్న వారు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ జాతర ఆహ్వాన పత్రిక

దేవరకొండ ఆగస్టు 28 ( వార్తా వేదిక సూర్య):-



చందంపేట మండలం లోని చిత్రియాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ జాతరను స్థానిక సర్పంచ్ చాట్ల చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించనున్నా అంకాలమ్మ జాతర ఆహ్వాన పత్రికను బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ గారికి వారి నివాసం లో కలిసి పట్టికను అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల చిరంజీవి, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కాకునూరి పాపయ్య, కేతావత్ హరిలాల్ నాయక్ , నల్లగంటి కొండల్, నేనావత్ నాగార్జున నాయక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా ఫెయిల్!

### -ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### --బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య):-



ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫామ్‌లు అందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ విమర్శించారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్‌లు సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, మూడు నెలలుగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనిఫామ్‌లు లేక విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అష్టకష్టాలు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా మొద్దునిద్రలో ఉందని మండిపడ్డారు. విద్యాశాఖను తన గుప్పిట్లో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల సమస్యలను మాత్రం గాలికొదిలేశారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంతో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు వెంటనే యూనిఫామ్‌లు అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు

## కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య ):-
హైదరాబాద్ దేవరకొండ మండలం చింతబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నోముల రవీందర్ హైదరాబాద్ హస్తినాపురంలోని ఆరుష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రికి వెళ్లి రవీందర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డిండి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తను కూడా ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శించి, ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ వైద్యులతో మాట్లాడి, ఇద్దరికీ మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన చికిత్సను అందించి త్వరగా కోలుకునేలా చూడాలని సూచించారు. వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి తమ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యకు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల డ్రా





### - లక్ష్మీగూడలో హౌసింగ్ టవర్స్ కేటాయింపు ప్రక్రియ.. పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో భాగంగా క్యూర్ హైదరాబాద్ ఏరియాలో నిర్మించిన హౌసింగ్ టవర్స్ కేటాయింపు నకు డ్రా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు డ్రా నిర్వహించారు. డ్రా ప్రక్రియను లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హతే ప్రామాణికంగా, పారదర్శకతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అధికారులు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనల ప్రకారం డ్రా ప్రక్రియను నిర్వహించినట్లు పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరనున్న నేపథ్యంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఐక్యతకు ప్రతీకగా 47వ భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలు

### - నార్సింగి సర్కిల్‌లో అధికారులతో సమన్వయ సమావేశం

రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :
లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో హిందూ సమాజ ఐక్యతే లక్ష్యంగా కొనసాగుతున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 47వ వార్షిక ఉత్సవాలకు సిద్ధమవుతోంది. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ కన్వీనర్ వై. శ్రీధర్, సహ కన్వీనర్ బొక్కా బాల్ రెడ్డి, ప్రతినిధులు నాగేష్, సిద్ధప్ప, రమాకాంత్ రెడ్డి, జయదీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై మున్సిపాలిటీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. మండపాల ఏర్పాటు నుంచి గణేష్ విగ్రహాల నిమజ్జనం వరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ధర్మ పరిరక్షణ, హిందూ ఐక్యతే ధ్యేయం : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు



మాట్లాడుతూ.. సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ ఐక్యతే సమితి ప్రధాన లక్ష్యాలని తెలిపారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చూపిన సమైక్యతా మార్గంలో గత 46 ఏళ్లుగా ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రస్తుతం 47వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాయని పేర్కొన్నారు. ఉత్సవాల ప్రతి ఘట్టంలోనూ భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ధర్మ పరిరక్షణ, హిందూ సమాజ ఐక్యత కోసం హిందూ బాంధవులందరూ ఏకమై గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాల సజావు నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం, మున్సిపాలిటీ, పోలీసు శాఖలు సంపూర్ణ సహకారం అందించాలని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఉత్సవ సమితి ప్రతినిధులు కోరారు.

# మహేశ్వరం ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలి - జేఏసీ డిమాండ్



### తీర్మానాలు చేయని సర్పంచులకు నిరసనగా 31న, సెప్టెంబర్ 1న రిలే నిరాహార దీక్షలు

### జేఏసీ చైర్మన్ మత్తుల రఘుపతి



మహేశ్వరం ఆగస్టు 28 వార్త వేదిక సూర్య
రంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో కలపాలని ఫ్యూచర్ సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మహేశ్వరంలో జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మహేశ్వరం, కందుకూరు మండలాలకు చెందిన కొన్ని గ్రామాలు ఇప్పటికే విలీనం అయ్యాయని, మిగిలిన గ్రామాలను కూడా చేర్చాలని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఏకగ్రీవ తీర్మానాలు చేసి ఎంపీడీవో ద్వారా ప్రభుత్వానికి, జేఏసీకి అందజేయాలని కోరారు.

ఈ అంశంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ - స్థానికులకు ఉపాధి అవకాశాలు: జేఏసీ చైర్మన్ రఘుపతి**

జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ.. సుమారు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఐటీ, ఏఐ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, విద్య, వైద్యం, తయారీ రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ కు శంకుస్థాపన జరగడం పెట్టుబడుల ఆకర్షణకు నిదర్శనమన్నారు.

ఫ్యూచర్ సిటీలో పరిశ్రమలు, సంస్థలు ఏర్పాటైతే స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే రహదారులు అభివృద్ధి కానుండటంతో మహేశ్వరం రవాణాపరంగా కీలక ప్రాంతంగా మారుతుందని తెలిపారు. బుల్లెట్ ట్రైన్, మెట్రో, రతన్ టాటా 300 ఫీట్ల రేడియల్ రోడ్లు, మల్టీమోడల్ రవాణా వ్యవస్థలు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందన్నారు.

**రియల్ ఎస్టేట్, వ్యాపారాలకు మహర్దశ:**

కొత్త పరిశ్రమలు, కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, రహదారుల అభివృద్ధితో రియల్ ఎస్టేట్, నిర్మాణం, రవాణా, హోటళ్లు, చిన్న వ్యాపారాలు, సేవా రంగాలు విస్తరించే అవకాశం ఉందన్నారు.

జేఏసీ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే మహేశ్వరం ప్రాంతానికి భారీగా ప్రయోజనం చేకూరుతుందని, భవిష్యత్ తరాలకు మెరుగైన నగరాన్ని అందించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ ముందుకు రావాలని కోరారు.

ఫ్యూచర్ సిటీలో విలీనం కోసం తీర్మానం చేయని గ్రామాల సర్పంచ్ ల తీరుకు నిరసనగా ఈ నెల 31న, సెప్టెంబర్ 1న మహేశ్వరంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని జేఏసీ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వట్టే లా మల్లేష్ యాదవ్, రాష్ట్ర బీజేపీ నాయకుడు కడారి జంగయ్య, సీపీఐ నాయకుడు దత్తునాయక్, బీజేపీ మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాకిశ్వర్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, జేఏసీ సలహాదారు కె. జగన్ రెడ్డి, గోటికె రవీందర్ రెడ్డి, నర్సింహా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## దేవరకొండ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య ):-
దేవరకొండ పట్టణం లోని ఎం కె ఆర్ క్రికెట్ మైదానంలో దేవరకొండ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత నాయకత్వ లక్షణాలను పెంపొందిస్థాయి అని . క్రికెట్ లోనే ఆల్ రౌండ్ కాదు నిజ జీవితంలో కూడా యువత ఆల్ రౌండ్ లాగా ఎదగాలని అన్నారు చదువులోనైనా, ఆటలోనైనా , ఉద్యోగం లోనైనా సాధన అవసరం అని అన్నారు క్రీడాకారులు స్నేహపూర్వకమైన వాతావరణంలో ఉత్సాహంగా టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయాలని తన తరుపున 25000/ రుపాయలు మెదటీ బహుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో కేతావత్ హరిలాల్ నాయక్ , యండి ఇలియాస్ పటేల్ , నిర్వాహకులు అఖిల్ , యండి పాషా, ముత్తాఫీ, ఉమర్ , నేనావత్ నాగార్జున నాయక్ , పెద్ది రాజు , చంటి , వినయ్ , సాయిరాం , ముజ్జు తదితరులు పాల్గొన్నారు

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు

దేవరకొండ ఆగస్టు 28 ( వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ పవిత్రమైన రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, ప్రేమ, అనురాగం, ఆప్యాయత, పరస్పర నమ్మకానికి ప్రతీక గా జరుపుకునే పవిత్రమైన పండుగ అని అన్నారు. సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను కోరుకోవడం, సోదరుడు తన సోదరికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. రాఖీ అనేది కేవలం ఒక దారపు ముడి కాదని, సోదరసోదరీమణుల మధ్య జీవితాంతం కొనసాగే అనుబంధం, బాధ్యత, ప్రేమకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాల నుంచి జీవితంలోని ప్రతి అడుగులో అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ఒకరికొకరు తోడుగా నిలిచే బంధమే రాఖీ పండుగ స్ఫూర్తి అని అన్నారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లను గౌరవిస్తూ, వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని, సోదరీమణులు తమ సోదరుల అభివృద్ధి, ఆయురారోగ్యాల కోసం ఆకాంక్షించాలని కోరారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలు ప్రేమ, ఐక్యత, మానవీయ విలువలను పెంపొందిస్తాయని అన్నారు. రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో ఆనందం, ఆత్మీయత, సంతోషాలను నింపాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధం ఎల్లప్పుడూ చిరస్థాయిగా ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకాంక్షించారు

## ఐదు కుండముల మహా గాయత్రీ యజ్ఞం, యజ్ఞోపవీతం, రక్షాబంధన్ కార్యక్రమం

దేవరకొండ ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ):-





కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం అఖిల విశ్వ గాయత్రీ పరివార్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదు కుండముల గాయత్రి యజ్ఞం, యజ్ఞోపవీతం, రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వింజమూరు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతిరోజు గాయత్రి జపం చేయడం వలన మంచి జరుగుతుందన్నారు. యజ్ఞోపవీత కార్యక్రమం లో భాగంగా మొదటి దారంలోని మొదటి పోగులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, రెండవ పోగులో సరస్వతీ, లక్ష్మి, పార్వతి మూడవ పోగులో తల్లి, తండ్రి, గురువు గా భావిస్తారు అన్నారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని సూచించారు. రక్షాబంధన్ తో అక్క తమ్ముడు అన్న చెల్లెలు బంధమే కాకుండా దేశ రక్షణకు కూడా పాటుపడాలన్నారు. సన్మార్గంలో ప్రజలు నడిచే పలు సూచనలు చేశారు .ఈ బృహత్తర కార్యక్రమం తో ఆలయంలో పండగ వాతావరణం చోటుచేసుకుంది .అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల వెంకటేశ్వర్లు ,నీల విజయకుమార్, నూతనగంటి జగన్, గాజుల కుశాల్, వింజమూరు చంద్రమౌళి , దుర్గయ్య, ఓంకారం, మారం వెంకటేశ్వర్లు, శ్రీహరి గోపాల చారి, నారాయణ, నాగార్జున రెడ్డి, రవి, సత్యనారాయణ ,మంజుల తదితరులు పాల్గొన్నారు



# నాగర్‌కర్నూల్



### ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్‌కు రాఖీ కడుతున్న మహిళలు

**గట్టుప్పల.ఆగస్టు 28.వార్త వేదిక సూర్య:**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రం లోని తన నివాసం వద్ద ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్ రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు బాస్కర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మహిళలకు చిరలు పంపిణీ చేసి భోజనాలు ఏర్పాటు చేశారు.గ్రామంలో వివిధ ప్రాంతాల నుండి తమ ఆడపడుచులు వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు.అక్క చెల్లెల్లు అన్నా తమ్ముళ్లకు హారతులు ఇచ్చి నోటిని తిపి చేసి తమ ఓనత్యాన్ని చాటుకున్నారు. సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అని అన్నారు.ఈఎల్వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

### నూతన కారును ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దంపతులు

**దేవరకొండ ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య):-**



దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని చీత్రియాల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ కాకునూరి రంగయ్య గౌడ్ నూతనంగా కారు కొనుగోలు చేసిన సందర్భంగా హైదరాబాద్‌లోని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారి నివాసం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న కలిసి నూతన కారుకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రంగయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వాహనంతో సుఖసంతోషాలతో ప్రయాణాలు సాగాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రంగయ్య గౌడ్‌కు అభినందనలు తెలిపారు

### ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**గట్టుప్పల ఆగస్టు28.వార్త వేదిక సూర్య:**



గట్టుప్పల గ్రామంలో రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెల్ల అనుబంధానికి అక్క తమ్ముల ఆప్యాయత అనురాగ బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ వేడుకలను ప్రతి కుటుంబంలో ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలను తినిపించి ఆశీర్వాదాన్ని తీసుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ అక్క తమ్ముళ్లు అన్న చెల్లెల్ల అనుబంధమైన రాఖీ బాంధన్ కట్టి ఆత్మీయతను చాటుకున్నారు.

### అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**నాంపల్లి ఆగస్టు 28(వార్త వేదిక సూర్య)**



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను శుక్రవారం కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెల్లెలు తన అన్నకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించింది. అన్న తన చెల్లెలికి కానుక అందించి, ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు.

రాఖీ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు ఒకచోట చేరి సందడి చేశారు. చిన్ననాటి నుంచి కొనసాగుతున్న అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీక అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి





### జిల్లా కలెక్టర్ కు రాఖీలు కట్టిన బాలికలు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య )**
అన్నా, చెల్లెలు, అక్క, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా సంవత్సరానికి ఒకసారి జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోదరికి తన సోదరుడు కలకాలం రక్షగా, తోడుగా ఉంటాననే నమ్మకాన్ని, భరోసాను రాఖీ పండుగ ద్వారా కల్పిస్తాడని,అదే నమ్మకంతో అక్కా,చెల్లెళ్లు తన సోదరులకు రక్షాబంధన్ కడతారని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం పానగల్‌లో ఉన్న చారుమతి అనాధాశ్రమ బాలికలు జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు. సోదరీ, సోదరుల ప్రేమానుబంధాలతోపాటు, వారికి రక్షగా నిలుస్తామనే భరోసాను కల్పించే రాఖి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు రాఖీలు కట్టిన బాలికలకు జిల్లా కలెక్టర్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా అన్నదానం



కుల మతాలకు అతీతంగా మైనారిటీ యువకుల ధాతృత్వం

**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనారిటీ యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్ , కౌన్సిలర్ మహమ్మద్ నిజాం , సీనియర్ జర్నలిస్ట్ అహ్మదుల్లా ఖాన్ అన్నదాన కార్యక్రమాన్ని వక్ఫ్ కాంప్లెక్స్ ముందు ప్రధాన రహదారి పక్కన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించిన యువతను వారు అభినందించారు. భూమిపై ఉన్న సకల జీవ జాతులతో పాటు మానవులను మానవులుగా చూడడమే ప్రవక్త బోధించారన్నారు. అందరిని సమానంగా చూస్తూ కులాలు మతాలు అనే భేదాభిప్రాయాలు లేకుండా సమాజ సేవే లక్ష్యంగా యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మహమ్మద్ నవాజ్, మహమ్మద్ నసీర్, మహమ్మద్ రియాజ్,మహమ్మద్ జునైద్, మహమ్మద్ మహమూద్, ఆ, నవాబ్ , మహమ్మద్ వాసిఫ్ లతోపాటు ముస్లిం మైనారిటీ యువకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్న డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :**



తాడూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రాఖీ పండుగ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సోదరభావంతో రాఖీలు పట్టించుకున్న అనంతరం వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థినులు ఎంతో ఆప్యాయతతో రాఖీలు కట్టడంతో డీఈఓ రమేష్ కుమార్ వారిని అభినందించారు. రాఖీ పండుగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థినులకు వివరించారు. సోదరభావం, ఆప్యాయత, పరస్పర గౌరవం, కుటుంబ విలువలను పెంపొందించడం లో ఇటువంటి పండుగలు ఎంతో ముఖ్యమైనవని, విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాఖీ వేడుకల అనంతరం డీఈఓ విద్యార్థినులతో కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. వారి చదువుకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన డీఈఓ వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో విద్యార్థినులు కూడా ఎంతో ఉత్సాహంగా స్పందించారు. తమ మధ్యకు వచ్చి రాఖీలు కట్టించుకోవడంతో పాటు తమతో కలిసి భోజనం చేయడం పట్ల విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు.

రాఖీ వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చే విధంగా డీఈఓ రమేష్ కుమార్ కేజీబీవీ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయత, భరోసా కల్పించేలా వ్యవహరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పరస్పర ఆత్మీయతతో మెలిగినప్పుడే విద్యా వాతావరణం మరింత ఆహ్లాదకరంగా ఉంటుందని డిఇఓ తెలిపారు.

ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

కేజీబీవీలలో చదువుతున్న బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థినుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

### అరుదైన దృశ్యం.. 81 ఏళ్ల వృద్ధురాలు అన్నకు రాఖీ

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య )**
అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమకు రాఖీ పండుగ ప్రతీక. నల్గొండ మండ లం ఎస్.టి కాలనీ శేష మ్మ గూడెం గ్రామంలో ఒక అరుదైన సంఘటన జరిగింది. 81 ఏళ్ల వృద్ధురాలు పుల్లమ్మ, తన అన్న తెలగమళ్ల నరస య్యకు రాఖీ కట్టి, తన ప్రేమను చాటుకున్నారు. అమ్మ నాన్నలంత ప్రేమతో పెంచుకునే ఈ బంధానికి రాఖీ పండుగ మరింత విలువను ఇస్తుంది. ఈ అద్భుతమైన సంఘటనకు గ్రామంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.



## అనురాగ్ యూనివర్సిటీ నుండి పీహెచ్డీ అందుకున్న మల్లికార్జున్

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య )**



గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ నల్గొండ లో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పని చేస్తున్నటువంటి కే మల్లికార్జున్, దేవరకొండ నివాసికి అనురాగ్ యూనివర్సిటీ నుండి మల్టీ కల్చరల్‌ఇజం ఆన్ ద సెలెక్టెడ్ నావెల్స్ ఆఫ్ చిత్రా బెనర్జీ దివాకరుని: ఏ స్టడీ, అనే అంశంపై పీహెచ్డీ అవార్డు రావడం జరిగింది. అనురాగ యూనివర్సిటీ లో డాక్టర్ ఎం శ్రీధర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో పై అంశంపై పరిశోధన చేయడం జరిగింది. మల్లికార్జున్ చేసిన పరిశోధనకు అనురాగ్ యూనివర్సిటీ పీహెచ్డీని ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనురాగ్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ అనంతలక్ష్మీ, యూనివర్సిటీ వ్యవస్థాపకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మల్లికార్జు ను అభినందించారు. తన పిహెచ్డి కి సహకరించినటువంటి అనురాగ్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మిత్రులకు, కుటుంబ సభ్యులకి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఈ రామిరెడ్డి కి, అలాగే కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ ఎస్ రాజారామ్ కి మల్లికార్జున్ ధన్యవాదాలు తెలియజేశారు.



### వైభవంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**గట్టుప్పల.ఆగస్టు 28.వార్త వేదిక సూర్య:**
మండల వ్యాప్తంగా శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బీజేపీ నాయకులు కర్నాటి ప్రవీణ్ నేత కు రాఖీ కట్టి అక్క తమ తమ్ముళ్లకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమ అనుబంధాన్ని పంచుకున్నారు

### నాటి విద్యుత్ అమరవీరుల పోరాట ఫలితమే నేడు ఉచిత విద్యుత్ : సిపిఎం జిల్లా కార్యదర్శి

**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :**




నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన విద్యుత్తు అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా నాటి అమరవీరుల పోరాటాన్ని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఆనాటి పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్ కరంట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28 నాడు హైదరాబాద్ నగరంలో విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి పోరాటం వృధా కాదని వారి యొక్క పోరాట స్ఫూర్తితో సాగించిన మహోజ్వల పోరాటంలో 2000 సంవత్సరం లో విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలపై భారాలు మోపకుండా వెనకడుగు వేశాయని నాటి పోరాట ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు భయపడ్డాయని ఆయన అన్నారు. నాటి పోరాట ఫలితంగా విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని పెద్ద ఎత్తున వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాదులోని బషీర్ బాగ్ వద్ద జరిగిన పోరాటంలో ఆనాటి అధికార టిడిపి ప్రభుత్వం కాల్పులు జరిపి ముగ్గురిని హతమార్చింది ఆనాటి పోరాటం వల్ల నేడు రైతులకు ఉచిత కరెంటు అమలైందని అన్నారు. అప్పటినుంచి విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు భయపడేవి, కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అదే టిడిపి ప్రభుత్వం సహకారంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 2021 నూతన విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి మళ్ళీ ప్రజలపై బారాలు మోపి కార్పొరేట్ సంస్థలు ఆదాని ,అంబానీల జేబులు నింపాలని చూస్తున్నారు . నూతన విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టి ఉచిత కరెంటు దూరం చేయాలనే ఆడుతున్న నాటకం లో భాగంగానే ఈరోజు తీసుకు వచ్చిన నూతన విద్యుత్ సవరణ బిల్లు అని ఆయన అన్నారు 2000 సంవత్సరంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం దుర్మార్గంగా కర్కశంగా శాంతియుతంగా పోరాటం నిర్వహిస్తున్న ఉద్యమకారులపై విరుచుకుపడి రక్తాన్ని కళ్ళ చూసిన నాటి చంద్రబాబు నాయుడు నేడు మతతత్వ బిజెపి పార్టీతో కుమ్మక్కై నాటి ఎన్టీఆర్ లౌకికవాదాలను తుంగల తొక్కాడని ఆయన అన్నారు. ఇప్పుడు మాత్రం దేశానికి నరేంద్ర మోడీ మాత్రమే మార్పు తీసుకు రాగలరని మోడీకి డబ్బా కొడుతూ తిరుగుతున్నాడని ఆయన అన్నారు. మరొకవైపు సనాతన ధర్మం పేరుతో పవన్ కళ్యాణ్ మోడీ యొక్క మెప్పు పొందడానికి సినిమా నాటకాలు ఆడుతున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికైనా విద్యుత్తు అమరవీరుల పోరాట స్ఫూర్తితో నూతన విద్యుత్తు సవరణ బిల్లు రద్దయ్యే వరకు పోరాడాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య గుంపల్లి అశోక్ తారా సింగ్ నాయకులు మల్లికార్జున్ శివ శ్రీనివాసులు చారి నిజాం భాష వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వి ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి..**

**ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ ఆవిర్భావ దినోత్సవం..**



మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య): వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. విహెచ్ పిఎస్ 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జిల్లా వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వికలాంగులందరికీ తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని, ప్రస్తుతం అందిస్తున్న రూ.4,000 పింఛన్‌ను రూ.6,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడంతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ప్రభుత్వ శాఖల్లో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ంఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు శివకుమార్, రాజు, ఆంజనేయులు, ఈశ్వర్, నర్సింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీరాములు, వై. నర్సింహులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.






## నూలు పూర్ణిమ మహోత్సవాల్లో మేయర్ గుమ్మల

**మార్కండేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య):



మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత అశోక్ టాకీస్ వద్దగల శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూలు పూర్ణిమ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మేయర్ మార్కండేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరిపై మార్కండేయ స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని, పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బేకరీ అనిత, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పుంజాల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫామ్ పాండ్ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్..

**కూలీలతో మాట్లాడి వేతనాలు, రైతులతో ఫామ్ పాండ్ ప్రయోజనాలపై ఆరా..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28 (వార్తావేదిక సూర్య):



రాంసింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఫామ్ పాండ్ పనులను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఎంపీడీవో జయరాం నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొంటున్న కూలీలతో మాట్లాడి రోజువారీ వేతనాలు, పనుల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్.. ఫామ్ పాండ్‌ల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరుచుకోవడంతో పాటు, రైతులకు ఫామ్ పాండ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి (పి ఎస్ ), టీఏ, ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమం రాఖీ వేడుకలో పాల్గొన్న డిఎస్పీ వెంకటేశ్వర్లు



మహబూబ్ నగర్ ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య ) : మహబూబ్ నగర్ జిల్లాలోని రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమంలో అత్యంత వైభవంగా రాక్షబంధన్ నిర్వహించారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్ అధ్యక్షతన జరిగిన రక్షా బంధన్ వేడుకకు మహబూబ్ నగర్ డిఎస్పీ యం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రక్షా బంధన్ వేడుకలో డిఎస్పి కుమార్తె, కుమారుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు సన్నిధి విద్యార్థులతో కలిసి పరస్పరం రాఖీలు కట్టుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం బిఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి రక్షా బంధన్ ప్రతీకగా నిలిస్తుశీదని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను బావితరాలకు అందించేశీదుకు రాఖీ వేడుకలు ఎంత గానో దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యకమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, మల్లి కార్జున్, వెంకటేశ్వరమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## మిల్లెట్స్‌తో ఆరోగ్యం పదిలం..

**"మన మిల్లెట్స్ -- మన ఆరోగ్యం" నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన మేయర్ మమత శ్రీనివాస్..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య):



మహబూబ్‌నగర్ పట్టణంలోని గీతా హోటల్ సమీపంలో "మన మిల్లెట్స్ -- మన ఆరోగ్యం" నూతన బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో నూతన కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. సంప్రదాయ ఆహారపు అలవాట్లను ప్రోత్సహిస్తూ, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే ఇలాంటి కేంద్రాలు పట్టణంలో మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వాణిశ్రీ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బసవాయపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం..

**ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం అభినందనీయం: పి. శ్రీనివాస్ రెడ్డి..**

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 28 (వార్తావేదిక సూర్య):



దేవరకద్ర మండలం బసవాయపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్త కుర్వ రాజు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని తెలిపారు.

అనంతరం గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, పోతుల రాజేందర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం మైనింగ్ లో హట్టి- సింగరేణి జతకట్టాలి





**భవిష్యత్తు ప్రాజేక్టుల్లో జాయింట్ వెంచర్ గా కలిసి పని చేయడానికి పరిశీలన చేయాలి**

**సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశ నిర్దేశం**

**బంగారం శుద్ధి కేంద్రం పరిశీలన, హట్టి, యుటీ బంగారు గనులలో పర్యటన**

హైదరాబాద్, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య): బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ?కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు.

హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. ?బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.

**ఆర్థిక భద్రతలో బంగారం కీలకం**

దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. ?బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి--సింగరేణి భాగస్వామ్యంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. ?హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు.

'యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు. అనంతరం యుటీ భూ గర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలించారు. భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ?ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్నూరప్ప గౌడ, ?రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ..

**రాఖీ కట్టి ఆత్మీయతను చాటుకున్న సోదరీమణులు..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28 (వార్త వేదిక సూర్య):



అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సోదరీమణులు అన్నకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి తమ ప్రేమానురాగాలను చాటుకున్నారు.

ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమానుబంధం, ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని, కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పండుగ అని పేర్కొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఉచిత విద్యుత్తు

**- సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్**

**వలిగొండ:ఆగస్టు 28( వార్తా వేదిక సూర్య )** వలిగొండ మండల కేంద్రంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ మాజీ కార్యదర్శి పోలేపాక యాదయ్య. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ మాట్లాడుతూఅప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం విద్యుత్ టారిఫ్‌లను పెంచింది. ముఖ్యంగా వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులపై పెంపు భారంగా మారుతుందని ప్రతిపక్షాలు, రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో తీసుకున్న చర్యలు రైతులు, పేదలు, సామాన్య వినియోగదారులపై భారం పడుతుందని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగించారు. ఈ తరుణంలో బషీర్‌బాగ్ లోపోలీసులు లాఠీచార్జి, టియర్‌గ్యాస్, వాటర్ కేనన్లు ఉపయోగించిన తర్వాత కాల్పులు జరపడంతో ఈ ఘటనలో ముగ్గురు ఉద్యమ కారు లు---బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామ కృష్ణ---మరణించారు. పలువురు గాయ పడ్డారు అని అన్నారు. ఆ పోరాటం స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలు నిర్వహిం చాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు శీలం స్వామి ఆనాటి ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి మాట్లాడుతూప్రజా ఉద్యమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలు చైతన్యమైతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, సిపిఐ మండల సమితి సభ్యులు బొడిగే సుదర్శన్, చొప్పరి వెంకటేశం, కనక బోయిన ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు ఎనుగుల ఉప్పలయ్య, జక్కుల నరసయ్య, ఆదిమూలం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## యాదాద్రి భువనగిరి

# మోత్కూరులో ఘనంగా గాయత్రీ ధారణ



**మోత్కూరు, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ ఆలయంలో రాఖీ పండుగ ( నూలు పౌర్ణమి ) సందర్భంగా శుక్రవారం పద్మ బ్రాహ్మణులు మహేశ్వరం నాగరాజు ఆధ్వర్యంలో గాయత్రీ ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్ ముందుకు వచ్చి అందుకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ 2027 వచ్చే కార్తీకమాసంలో అసంపూర్తిగా ఉన్న శ్రీ శివభక్త మార్కండేయ ఆలయ ప్రారంభం చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘాల నాయకులు, పద్మశాలి పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి



**మోత్కూరు, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామ పరిధిలోని కొత్తగూడెంలో మెయిన్ రోడ్డు ఇరువైపులా నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజుల నుంచి నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు,వృద్ధులు, చిన్నారులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి సమస్యపై పలుమార్లు సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆ గ్రామస్తులు తెలిపారు. ఇదే విషయంపై నీటి సరఫరా పై వాటర్ మెన్ ను అడిగితే దురుసుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నీటి సమస్యపై శుక్రవారం గ్రామ సర్పంచ్ గుండు యాదగిరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు చంద్రయ్య,లింగారెడ్డి,బి.అవిలయ్య ఏ నర్సమ్మ,ఎన్ వెంకటేష్,జానీ మియా,శ్రీశైలం, బి.మహేష్,ఏ లక్ష్మి,జి సతీష్, బి రాములు,ఎస్.కె ఖలీల్ పాషా,ఏ సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి కి రాఖీ కట్టిన కౌన్సిలర్లు



**మోత్కూరు, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు,టీపీసీసీ మీడియా అండ్ పబ్లికేషన్ చైర్మెన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యలో మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చేరుకోగానే కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 2,12 వార్డు కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, మెంట రమణ లు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టి తమ సోదర భావన చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి,11వ, వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్,పొడిచేడు అనాజీపురం గ్రామాల సర్పంచులు జిట్ట సైదులు,బీసు వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమీర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరసానపల్లి సందీప్, స్థానిక నాయకులు గనగాని నర్సింహ్మ,షాకిరిద్దీన్ శ్రావణ్ ,రాహుల్, రామ నర్సయ్య ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీలకు యజ్ఞోపవీతధారణ



**రామన్నపేట, ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పద్మశాలి కాలనీలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పద్మ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గణపతి పూజ, గాయత్రీ మాత పూజ నిర్వహించి, పద్మశాలీలకు యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా పద్మశాలి సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవడంతో పాటు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని పలువురు పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పద్మశాలి సంఘం సభ్యులు, పద్మ బ్రాహ్మణులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్, ఉపాధ్యక్షులు సురపల్లి యాదగిరి, నాయకులు జెల్ల వెంకటేష్, గంజి అశోక్, వనం అంబదాసు, దొంత సత్తయ్య, దొంత యాదగిరి, చిందం ఉమాకాంతం, చలమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. పద్మ బ్రాహ్మణులు కొంగరి నరసింహ, పసునూరి ధనుంజయ, పొట్టబత్తిని రమేష్, ఏలూరు శీను, గంగుల మురళి, సూరపల్లి చంద్రమోహన్, జగన్, మధు, జెల్లా అశోక్, వనం సత్యనారాయణ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# చలో సెక్రటేరియట్ ముట్టడికి మాలలు తరలిరావాలి

**- కూచిమల్ల నాగేష్,మాల మహానాడు మండల అధ్యక్షులు**

**వలిగొండ : ఆగస్టు 28 ( వార్తావేదిక సూర్య )** వలిగొండ మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయడానికి చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు ఆగస్టు 31న నిర్వహించే చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, దాసరి లింగస్వామి, రాపోలు కృష్ణ, రాపోలు మూర్తి, రామలింగం, రాపోలు రమేష్, కేతం ఇంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.




# మోత్కూరులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**మోత్కూరు, ఆగస్టు 28 ( వార్తా వేదిక సూర్య):** అన్నా చెల్లెల, అక్కాబితమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెల, అక్క తమ్ముళ్ల రాఖీలు కట్టి సోదర భావాన్ని గుర్తు చేసుకొని తమ ఆత్మీయత చాటారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ బంధాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఈ పండుగ వేడుకలను నిర్వహించారు.

# పల్లెర్లలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 28,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం, జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నల్ల చంద్రస్వామి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిన అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సదస్సు జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ ముఖ్య అతిథిగా జరగనుందని, ఈ సదస్సుకు గ్రామం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశానికి విశిష్ట అతిథిగా ఆత్మకూరు(ఎం) మండల కో ఇన్చార్జి మందుల లింగస్వామి మాదిగ హాజరయ్యారు. అనంతరం నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వస్తుపుల జంగులు మాదిగ, అధికార ప్రతినిధిగా మోత్కూర్ శేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మేడి రవి మాదిగ, ఉపాధ్యక్షుడిగా జన్నపాల నరేష్ మాదిగ, కార్యదర్శిగా కొమ్ము సంతోష్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా ఎడ్ల నవీన్ మాదిగ, మేడి చరణ్ మాదిగ, మేడి అర్జున్ మాదిగ, ఎడ్ల శివకుమార్ మాదిగ, మోత్కూర్ నవీన్ మాదిగ, వస్తుపుల నవీన్ మాదిగ ఎన్నికయ్యారు.

అలాగే నూతన ఎంఎస్పీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొమ్ము సంపత్ మాదిగ, అధికార ప్రతినిధిగా మేడి నగేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల సంజీవ మాదిగ, ఉపాధ్యక్షుడిగా మేడి ఆనంద్ మాదిగ, కార్యదర్శిగా వస్తుపుల పాపయ్య మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మేడి నర్సింగ్ రావు మాదిగ, ఎడ్ల సహదేవ్ మాదిగ, వస్తుపుల మల్లేష్ మాదిగ, సంగపాక నవీన్ మాదిగ, మేడి నర్సింహ్మా మాదిగ ఎన్నికయ్యారు. మండల కమిటీకి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ బాధ్యులుగా మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ, జన్నపాల శేఖర్ మాదిగ, మేడి స్వామి మాదిగ, కొమ్ము మత్స్యగిరి మాదిగ, కొమ్ము రాజు మాదిగ, ముత్తయ్య మాదిగ ఎన్నికయ్యారు. అలాగే జర్నలిస్ట్ విభాగానికి మేడి స్వామి మౌర్య మాదిగ, ఉద్యోగ విభాగానికి మోత్కూర్ కృష్ణ మాదిగ ఎన్నికయ్యారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 101 || శనివారం || ఆగస్టు, 29, 2026



# యాదాద్రి భువనగిరి

# వైభవంగా మద్దెలమ్మ బోనాల పండుగ

**- భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం, గాయత్రి హోమం.. ఘనంగా బోనాల ఊరేగింపు**





**రామన్నపేట, ఆగస్టు 28 (వార్తా వేదిక సూర్య):** రాఖీ పౌర్ణమి సందర్భంగా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో మరుద్వజ (మద్దెలమ్మ) బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివభక్త మార్కండేయ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రాభిషేకం, గాయత్రి హోమం నిర్వహించడంతో పాటు పద్మశాలి భక్తులకు ఉచితంగా యజ్ఞోపవీతాలు (జంధ్యాలు) ధరింపజేశారు. అనంతరం స్టాండుమగ్గంపై చీర నేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన ర్యాలీని ప్రారంభించారు. డప్పు చప్పుళ్లు, భజన పాటల మధ్య మహిళలు బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా తరలివెళ్లారు. శివసత్తుల నృత్యాలు, భక్తుల జయజయధ్వానాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మద్దెలమ్మ అమ్మవారికి బోనం, చీరను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

**పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**

పండుగ సందర్భంగా సిరిపురం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షుడు జెల్లా శ్రీనివాసు, ఉపాధ్యక్షుడు పున్న వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, సహాయ కార్యదర్శి అప్పం సత్యనారాయణ, కోశాధికారి కొంగర సుదర్శన్, కార్యవర్గ సభ్యులు ఐటిపాముల రంగయ్య, గంజి రామకృష్ణ, రాపోలు సత్యనారాయణ, కొంగరి సత్యనారాయణ, మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షుడు రాపోలు విశ్వనాథం, కార్యదర్శి అప్పం శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ మూడు గుడ్ల అనుష రమేష్ పాల్గొన్నారు. అలాగే సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రాపోలు షణ్ముఖం, ఉపాధ్యక్షుడు భారత మృత్యుంజయ, ప్రధాన కార్యదర్శి అప్పం తిరుమలయ్య, కోశాధికారి పున్న అమరేందర్, గుండు శాంతికుమార్, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, బడుగు రమేష్, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, అప్పం లక్ష్మి, నర్స్ రామాలయం మాజీ చైర్మన్ రాపోలు స్వామి, పున్న శ్రవణ్‌కుమార్, జిల్లా లక్ష్మీనారాయణ, ఏలే నరసింహ, మిరియాల రామలింగం, అప్పం లక్ష్మీ నరసయ్య, అప్పం గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రాఖీ కట్టిన శ్రావణి



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 28, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంరాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య కుమార్తె శ్రావణి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య నివాసంలో ఆయనను కలసి రాఖీ సూత్రాన్ని కట్టారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఆడపడుచుకు అన్నలా అండగా నిలుస్తూ, అన్ని వేళలా రక్షణగా ఉంటున్నందుకు ఐలయ్యకు శ్రావణి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ విప్ అయిలయ్య లకు రాఖీ కట్టిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



**మోత్కూరు, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య);** రక్షాబంధన్ పురస్కరించుకొని శుక్రవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నివాసం ,ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకు యాదగిరిగుట్టలోని ఆయన క్యాం పు కార్యాలయంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్ రాఖీలను కట్టి సోదర భావాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లకు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విప్ అయిలయ్య మాట్లాడుతూ మహిళ సంక్షేమానికి తమ వంతు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**- సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్**





**సికింద్రాబాద్, ఆగస్టు 28(వార్త వేదిక సూర్య)** రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పద్మశాలి సంఘం కార్యాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు పాల్గొన్నారు. అనంతరం 11 మంది తో కలిసి గాయత్రి మరియు జంజర పూజ కార్యక్రమం నిర్వహించారు. మంద జగన్ – భవాని, మంద ఈశ్వర్ – రమ, మార్పెల్లి రవి – సునిత, మంద మురళి – భవాని, స్వర్గం బాబురావు – స్వరూప, కర్నాటి వెంకటేష్ – స్వరూప, వేముల శ్వేత – రాజు, చింతకింది సుధాకర్ – వాసుద, కరుణాకర్ – లావణ్య, ఆమంచ మార్కండేయ – రమ, తౌటం సతీష్ – కావ్య, దిండిగల శ్రీకాంత్ – సంగీత, అంకం శ్రీకాంత్, చింతకింది సాయి కిరణ్ .ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, బొమ్మ నరేందర్, గోలి జనార్ధన్, వల్లపు కృష్ణమూర్తి, వోగ్గు శ్రీధర్, గబ్బేట రాజు, బొగ సంజీవ కుమార్, కర్పల్లి శ్రీకాంత్, తిరుమల రవి, తిరుమల సంతోష్, పులి శివకుమార్, శ్యామల శివకుమార్, ఆమంచ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్కచెల్లెళ్లకు అండగా ఉంటాం

**- తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అక్కచెల్లెళ్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి కలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కచెల్లెళ్లు ఆయనకు ఆత్మీయంగా రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వారి ప్రేమాభిమా నాలకు తోకల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కచెల్లెళ్లకు ఎల్లప్పుడూ అండగా, తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రక్షాబంధన్ పండుగ ప్రతి అక్కచెల్లెలి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ రక్షాబం ధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్ర మంలో ఉడుత లక్ష్మి, అంజమ్మ, జి. లక్ష్మి, పద్మ, లత, భాగ్యమ్మ, పూజ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# పోకర్ణ గ్రానైట్‌లో కార్మికుడి మృతి..

# రూ.20 లక్షల పరిహారం చెల్లించాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్**



**రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :** పోకర్ణ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుడు పప్పు యాదవ్ మృతికి బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. నందిగామ మండల పరిధిలోని మేతగూడ గ్రామ శివారులో ఉన్న పోకర్ణ గ్రానైట్ పరిశ్రమలో వలస కార్మికుడిగా పనిచేస్తున్న 30 ఏళ్ల పప్పు యాదవ్ శుక్రవారం విధుల్లో ఉండగా ఛాతిలో తీవ్రమైన నొప్పి వచ్చిందని పర్వతాలు తెలిపారు. తనను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని యాజమాన్యాన్ని కోరినప్పటికీ స్పందించలేదని ఆరోపించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కార్మికుడి పరిస్థితి విషమించి మృతి చెందారని ఆయన పేర్కొన్నారు. కార్మికుడు మృతి చెందిన అనంతరం హుటాహుటిన హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి నామమాత్రపు చికిత్స చేయించినట్లు చూపిస్తూ, పప్పు యాదవ్ మృతిని సాధారణ మరణంగా చిత్రీకరించేందుకు కంపెనీ యాజమాన్యం ప్రయత్నించిందని పానుగంటి పర్వతాలు విమర్శించారు. కార్మికుడి మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే వారి తరఫున కంపెనీ ఎదుట బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# శంషాబాద్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల గోడపత్రిక విడుదల



**రాజేంద్రనగర్, ఆగస్టు 28 ( వార్త వేదిక సూర్య ) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ నాలుగో మహాసభలకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం విడుదల చేశారు. సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో కరీంనగర్ పట్టణంలో జరగనున్న రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి ముఖ్య అతిథిగా పాల్గొని గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ కరీంనగర్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలకు శంషాబాద్ మండల కేంద్రం నుంచి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో శంషాబాద్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గిలక రాజు, మండల అధ్యక్షులు శ్రీను, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ఎద్దుల శ్రీను, మండల ఉపాధ్యక్షులు దండు రవి, కార్మికులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి



**సికింద్రాబాద్, ఆగస్టు 28(వార్త వేదిక సూర్య) :** అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ కుటుంబ సభ్యులు సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పలు ప్రాంతాల్లో రాఖీ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలు మరింత బలపడాల్సిన అవసరం ఉందని, అలాంటి బంధాలను గుర్తుచేసే పండుగగా రాఖీ పౌర్ణమి ప్రత్యేకతను సంతరించుకుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రేమ, ఆప్యాయత, పరస్పర సహకారం, కుటుంబ విలువలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**